ॐ

# శ్రీ వినాయక వ్రతము

ఓం సర్వేభ్యో గురుభ్యో నమః । ఓం సర్వేభ్యో దేవేభ్యో నమః । ఓం సర్వేభ్యో బ్రాహ్మణేభ్యో నమః ॥ ప్రారంభ కార్యం నిర్విఘ్నమస్తు । శుభం శోభనమస్తు । ఇష్ట దేవతా కులదేవతా సుప్రసన్నా వరదా భవతు ॥ అనుజ్ఞాం దేహి ॥

## ఆచమ్య

*(చిటికెనవ్రేలును విడిగాయుంచి కుడిచేతి బొటనవ్రేలి కొనను మధ్యవ్రేలి మధ్యగంటును తాకించి, చేతిని గోకర్ణాకృతి చేసి, శనగపప్పుబద్ధ మునుగునంత నీరు వేసుకొని శబ్దముచేయకుండ త్రాగవలెను. స్వాహా చెప్పినపుడు ఉద్ధరిణితో ఆచమనపాత్రలోని నీళ్ళు పుచ్చుకునేది.)*

కేశవాయ స్వాహా । నారాయణాయ స్వాహా । మాధవాయ స్వాహా ।

ఓం గోవిందాయ నమః । ఓం విష్ణవే నమః । ఓం మధుసూదనాయ నమః । ఓం త్రివిక్రమాయ నమః । ఓం వామనాయ నమః । ఓం శ్రీధరాయ నమః । ఓం హృషీకేశాయ నమః । ఓం పద్మనాభాయ నమః । ఓం దామోదరాయ నమః । ఓం సంకర్షణాయ నమః । ఓం వాసుదేవాయ నమః । ఓం ప్రద్యుమ్నాయ నమః । ఓం అనిరుద్ధాయ నమః । ఓం పురుషోత్తమాయ నమః । ఓం అధోక్షజాయ నమః । ఓం నారసింహాయ నమః । ఓం అచ్యుతాయ నమః । ఓం జనార్దనాయ నమః । ఓం ఉపేంద్రాయ నమః । ఓం హరయే నమః । శ్రీ కృష్ణాయ నమః ॥

ఆగమార్థం తు దేవానాం గమనార్థం తు రక్షసాం । కుర్వే ఘంటారవం తత్ర దేవతాహవాన లాంఛనం ॥
*(ఘంటానాదము చేసేది)*

పృథివ్యా మేరుపృష్ఠ ఋషిః । సుతలం ఛందః । ఆదికూర్మో దేవతా । ఆసనశుద్ధ్యర్థే జపే వినియోగః ॥

*(ఎడమచేయి కుడివైపునకు కుడిచేయి ఎడమచేయిమీదుగా ఎడమవైపునకు ఆసనమును తాకుతూ క్రింది మన్త్రమును జపించవలెను.)*

పృథ్విత్వయా ధృతాలోకా దేవిం త్వం విష్ణునాధృతా ।
త్వం చ ధారయ మాం దేవీ పవిత్రం కురు చాసనం ।
అపసర్పంతు తే భూతాః యే భూతా భువిసంస్థితాః ।
యే భూతా విఘ్నకర్తారస్తే నశ్యంతు శివాజ్ఞయా ॥
అపక్రామంతు భూతాని పిశాచాః సర్వతో దిశమ్ ।
సర్వేషామవిరోధేన పూజాకర్మ సమారభే ॥

*(అక్షతలు వెనుక వేసుకొనవలెను)*

**ఆచమ్య**

**పునరాచమ్య**

**ప్రాణానాయమ్య**

ప్రణవస్య పరబ్రహ్మా ఋషిః । పరమాత్మా దేవతా । దైవీ గాయత్రీ ఛన్దః । ప్రాణాయామే వినియోగః ॥

*(ప్రాణాయామ ప్రక్రియ రేచక, పూరక మఱియు కుంభక మని మూడుభాగములు. ఉంగరపు మఱియు చిటికెన వ్రేళ్లతో ఎడమ నాసికను, బొటన వ్రేలును కుడి నాసికను నొక్కిపట్టుకొని "అ" అక్షరమును పదహారు మార్లు ఉచ్చరించుటకు పట్టు కాలమును ఒక కాల ప్రమాణముగా చేసికొని ఎడమ నాసికారంధ్రమునుంచి వాయువును రెండు కాలప్రమాణములలో పీల్చవలయును. దీనిని పూరకమనియందురు. తఱువాత మూడుకాలప్రమాణములపాటూ శ్వాసను బంధింపవలెను. దీనిని కుంభకమనియందురు. క్రింది విధముగా గాయత్రీ మంత్రమును మూడుమార్లు స్మరించవలెను. తఱువాత కుడి నాసికారంధ్రమునుంచి వాయువును ఒక కాలప్రమాణములో విడువవలెను. దీనిని రేచకమనియందురు.)*

ఓం భూః । ఓం భువః । ఓం సువః । ఓం మహః । ఓం జనః । ఓం తపః । ఓం  సత్యం ॥

ఓం తత్సవితుర్వరేణ్యం । భర్గో దేవస్య ధీమహి ।
ధియో యో నః ప్రచోదయాత్ ।
ఓమాపోజ్యోతీరసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్ ॥

**సంకల్పః**

శుభే శోభనే ముహూర్తే । ఆద్య బ్రహ్మణః । ద్వితీయ పరార్ధే । శ్వేతవరాహకల్పే । వైవస్వతమన్వన్తరే । కలియుగే । ప్రథమపాదే । భరతవర్షే । భరత ఖండే । జంబూద్వీపే । దణ్డకారణ్యే । గోదావర్యాః దక్షిణే తీరే । శాలివాహన శకే రామక్షేత్రే అస్మిన్ వర్తమానే వ్యవహారికే చాంద్రమానేన ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే । ...సంవత్సరే ...ఆయనే ...ఋతౌ ...మాసే ...పక్షే ...తిథౌ ...వాసరయుక్తాయాం శుభనక్షత్ర శుభయోగ శుభకరణ యేవంగుణ విశేషేణ విశిష్ఠాయాం ...శుభతిథౌ । మమోపాత్త సమస్తదురుతిక్షయ ద్వారా శ్రీ వరసిద్ధివినాయక ప్రీత్యర్థమ్ । *(గృహస్థులు)* అస్మాకం సహకుటుంబానాం క్షేమస్థైర్య విజయవీర్య ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థమ్ । ధర్మార్థకామ మోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థమ్ । *(సుమంగళులు)* మమ యావజ్జీవం దీర్ఘసౌమంగల్య సిద్ధ్యర్థమ్ । *(యెల్లరూ)* వర్షేవర్షే కర్తవ్య । మమ సర్వకార్యాణాం నిర్విఘ్న పరిసమాప్త్యర్థమ్ । మిథ్యాభివాద

పరిహారార్థమ్ । విద్యాలాభార్థమ్ । సిద్ధివినాయక దేవతా ముద్దిశ్య శ్రీసిద్ధివినాయక ప్రీత్యర్థం సంభవతా నియమేన సంభవద్భిః ద్రవ్యైః సంభవద్భిరుపచారైశ్చ యావశ్చక్తి ద్యానావాహనాది షోడశోపచారపూజాం కరిష్యే ॥

## ప్రార్థన

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే ॥

అయం ముహూర్తః సుముహూర్తోస్త్వితి భవంతో మహాంతోనుగృహ్ణంతు ॥

*(క్రింది మన్త్రమును వ్రతమును చేయువారు పూజ చేయించెడి బ్రాహ్మణునికి చెప్పవలెను.)*

అయం ముహూర్తస్సుముహోర్తోస్తు ॥

*(ఈ మన్త్రమును వ్రతమును చేయించెడి వారు చెప్పవలెను.)*

తదేవ లగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ ।
విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేంఘ్రిఽయుగ్మం స్మరామి ॥

లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాజయః ।
యేషాం ఇన్దీవర శ్యామో హృదయస్థో జనార్దనః ॥

యత్ర యోగీశ్వరః కృష్ణో యత్రపార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీర్విజయో భూతిర్ధృవానీతిర్మతిర్మమ ॥

అనన్యాశ్చింతయంతోమాం యేజనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యమ్ ॥

స్మృతే సకలకల్యాణ భాజనం యత్రజాయతే ।
పురుషస్తమజం నిత్యం వ్రజామి శరణం హరిమ్ ॥

సర్వదా సర్వకార్యేషు నాస్తితేషామ మఙ్గళమ్ ।
యేషాం హృదిస్థో భగవాన్ మఙ్గళాయతనో హరిః ॥

సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే ।
శరణ్యే త్ర్యంబకే దేవీ నారాయణీ నమోఽస్తుతే ॥

సర్వదా సర్వ కార్యేషు నాస్తి తేషాం అమంగళం ।
యేషాం హృదిస్థో భగవాన్ మంగళాయతనో హరిః ॥

## దీప స్థాపనా

అథ దేవస్య వామ భాగే దీప స్థాపనం కరిష్యే ।
అగ్నినాగ్ని సమిధ్యతే కవిర్గ్రిహపతిర్యువా హవ్యవాత్ జువాస్యః ॥

*(దీపమును వెలిగించేది)*

## భూమి ప్రార్థనా

*(రెండు అరిచేతులను నేలపై యుంచవలెను)*

మహిద్యౌ పృథ్వీచన ఇమం యజ్ఞం మిమిక్షతాం పిప్రతాన్నో భరీమభిః ॥

## కలశ స్థాపనా

ఓం ఆ కలశేషు ధావతి పవిత్రే పరిసించ్యతే ఉక్తైర్యజ్ఞేషు వర్ధతే ॥

*(కలశమును బియ్యముపై వుంచవలెను)*

ఓం ఇమం మే గంగే యమునే సరస్వతీ శుతుద్రిస్తోమం సచతా పరుష్ణ్య ।
అసిక్న్య మరుద్వృధే వితస్థయార్జీకీయే శ్రుణుహ్యా సుషోమయ ॥

*(కలశమును నీటితో నింపవలెను)*

ఓం గంధద్వారాం దురాధర్షాం నిత్య పుష్టాం కరీషిణీం ।
ఈశ్వరీం సర్వ భూతానాం తామి హోపహ్వయేశ్రియం ॥

*(కలశముపై గంధమును చల్లవలెను)*

ఓం యా ఫలినీర్యా అఫలా అపుష్పాయాశ్చ పుష్పాణి ।
బృహస్పతి ప్రసోతాస్థానో మంచత్వం హసః ॥

*(కలశములో వక్కను వుంచేది)*

ఓం సహిరత్నాని దాశుషేసువాతి సవితా భగః । తమ్భాగం చిత్రమీమహే ॥

*(ఆభరణములు కానీ, కడిగిన నాణెమునలు కానీ కలశములో వేసేది)*

ఓం హిరణ్యరూపః హిరణ్య సన్ద్రిగ్వాన్న పాత్స్యేదు హిరణ్య వర్ణః ।
హిరణ్యయాత్పరియోనేర్నిషద్యా హిరణ్యదాదదత్యన్నమస్మై ॥

*(బంగారము కానీ, దక్షిణ కానీ కలశములో వేయవలెను)*

ఓం కాన్డాత్ కాన్డాత్ పరోహంతి పరుషః పరుషః పరి ఏవానో దూర్వే ప్రతను సహస్రేణ శతేన చ ॥

*(కలశములో దూర్వారయుగ్మమును వుంచేది)*

ఓం అశ్వత్థేవో నిశదనం పర్ణేవో వసతిశ్కృత । గో భాజ ఇత్కిలా సథయత్స నవథ పూరుషమ్ ॥

*(కలశములో ఐదు ఆకులను వుంచేది)*

ఓం యువాసువాసః పరీవీతాగాత్ స ఉశ్రేయాన్ భవతి జాయమానః ।
తం ధీరాసః కావయః ఉన్నయంతి స్వాద్ధ్యో స్వాద్ధ్యో మనసా దేవయంతః ॥

*(కలశమునకు రవికగుడ్డను కట్టవలెను)*

ఓం పూర్ణాదర్వి పరాపత సుపూర్ణా పునరాపత । వస్నేవ విక్రీణావః ఇషమూర్జం శతకృతో ॥

ఇతి కలశం ప్రతిష్ఠాపయామి ॥
సకల పూజార్థే అక్షతాన్ సమర్పయామి ॥

## కలశ పూజ

కలశం గంధాక్షతపత్రపుష్పైరభ్యర్చ్య । హస్తేనాచ్ఛాద్య ।

*(కలశమునకు మూడుచోట్ల గంధమును అద్ది, గంధముపై అక్షతలను వుంచి, పూవును కలశములో వేసి, కలశముపై చేతినియుంచి క్రింది మన్త్రమును అనవలెను.)*

కలశస్య ముఖే విష్ణుః కణ్ఠే రుద్ర సమాశ్రితః । మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణాః స్మృతాః ॥

కుక్షౌ తు సాగరాః సర్వే సప్త ద్వీపా వసుంధరా । ఋగ్వేదోఽథయజుర్వేదస్సామవేదోఽహ్యథర్వణః ॥

అంగైశ్చ సహితాః సర్వే కలశాంబు సమాశ్రితాః । అత్ర గాయత్రీ సావిత్రీ శాంతి పుష్టికరీ తథా ॥

ఆయాన్తు దేవ పూజార్థం దురితక్షయకారకాః ॥

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ । నర్మదే సింధు కావేరీ జలేఽస్మిన్ సన్నిధిం కురు ॥

## కలశః ప్రార్థనాః

కలశః కీర్తిమాయుష్యం ప్రజ్ఞాం మేధాం శ్రియం బలం ।
యోగ్యతాం పాపహానిం చ పుణ్యం వృద్ధిం చ సాధయేత్ ॥

సర్వ తీర్థమయో యస్మాత్ సర్వ దేవమయో యతః ।
అథః హరిప్రియోసి త్వం పూర్ణకుంభం నమోఽస్తుతే ॥

ఇమం మిత్యస్య సింధుక్షిత్ప్రియమేధో నదీస్తుతిః జగతీ ।

ఇమం మే గంగే యమునే సరస్వతి శుతుద్రిస్తోమం సచతాపరుష్ణ్యా
అసిక్న్యా మరుద్వృధే వితస్తయార్జీకీయే కృణుహ్యా సుషోమయా ॥

అస్మిన్ కలశే సర్వాణి తీర్థాని తిష్ఠంతు ॥

## ప్రోక్షణమ్

*(క్రింది మన్త్రమును జపిస్తూ తన శరీరముపైనను పూజ చేయగోరువారలపై మఱియు పూజా ద్రవ్యములపై నీటిని చల్లవలెను.)*

కలశోదకేన పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య దేవమాత్మానం ప్రోక్షయేత్ ॥

శేషం విసృజేత్ ॥

## ద్వారపాలక పూజ

పూర్వద్వారే ద్వారశ్రియై నమః । ధాత్రై నమః । విధాత్రై నమః ।
దక్షిణద్వారే ద్వారశ్రియై నమః । బలాయ నమః । ప్రబలాయ నమః ।
పశ్చిమద్వారే ద్వారశ్రియై నమః । జయాయ నమః । విజయాయ నమః ।
ఉత్తరద్వారే ద్వారశ్రియై నమః । శంఖనిధయే నమః । పద్మనిధయే నమః ।
మధ్యే నవ రత్న ఖచిత దివ్య సింహాసనస్యోపరి శ్రీ మహా గణపతయే నమః ॥
ద్వారపాలక పూజాం సమర్పయామి ॥

## ప్రాణప్రతిష్ఠ

*(పువ్వులను అక్షతలను చేతిలోనికి తీసికొనేది)*

ఓం అస్య శ్రీ వరసిద్ధి వినాయక ప్రాణ ప్రతిష్ఠా మహామంత్రస్య । బ్రహ్మా విష్ణు మహేశ్వరా ఋషయః ।
ఋగ్యజుస్సామాథర్వాణి ఛన్దాంసి । ప్రాణశక్తిః పరాదేవతా । ఆం బీజమ్ । హ్రీం శక్తిః । క్రోం కీలకమ్ ।
వరసిద్ధి వినాయక దేవతా ప్రాణ ప్రతిష్ఠా సిద్ధ్యర్థే జపే వినియోగః ॥

## కరన్యాసః

హ్రాం అంగుష్ఠాభ్యాం నమః । హ్రీం తర్జనీభ్యాం నమః । హ్రూం మధ్యమాభ్యాం నమః । హ్రైం అనామికాభ్యాం నమః । హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః । హ్రః కరతలకరపృష్ఠాభ్యాం నమః ॥

## అన్యాసః

హ్రాం హృదయాయ నమః । హ్రీం శిరసే స్వాహా । హ్రూం శిఖాయై వషట్ । హ్రైం కవచాయ హుం । హ్రౌం నేత్రత్రయాయ వౌషట్ । హ్రః అస్త్రాయ ఫట్ ॥ భూర్భువస్వరోమితి దిగ్బన్ధః ॥

## ధ్యానమ్

రక్తామ్భోధిస్థపోతోల్లసదరుణ సరోజాధిరూఢా కరాబ్జైః |
పాశం కోదణ్డ మిక్షుద్భవ మణిగణమప్యంకుశం పంచబాణాన్ ||
బిభ్రాణాసృక్కపాలం త్రినయనలసితా పీనవక్షోరుహాఢ్యా |
దేవీ బాలార్కవర్ణా భవతు సుఖకరీ ప్రాణశక్తిః పరాన్నః ||

ఫ్రాం హ్రీం క్రోం య ర ల వ శ ష స హ హోం హంసస్సోహం సోఽహం హంసః ||

శ్రీ మహా గణపతి ప్రాణః మమ ప్రాణః | శ్రీ మహా గణపతి జీవః మమ జీవః |
వాఙ్మనః | శ్రోత్ర | జిహ్వాఘ్రాణైః | ఉచ్ఛ్వాశ నిశ్వాస రూపేణ బహిరాగత్య అస్మిన్ బిమ్బే (అస్మిన్ కలశే అస్మిన్ ప్రతిమాయాం) సుఖేన చిరం తిష్ఠన్తు స్వాహా ||

అస్యాం మూర్తౌ జీవస్తిష్ఠతు | అస్యాం మూర్తౌ సర్వేన్ద్రియాణి మనస్త్వక్చక్షుః శ్రోత్ర జిహ్వా ఘ్రాణ వాక్ పాణి పాద పాయూపస్థాఖ్యాని ప్రాణ అపాన వ్యాన ఉదాన సమానాశ్చాగత్య సుఖం చిరం తిష్ఠన్తు స్వాహా ||

అసునీతే పునరస్మాసు చక్షుః | పునః ప్రాణ మిహనో దేహి భోగమ్ |
జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరన్త మనుమతే మృళయానస్స్వస్తి ||

పునర్నో అసుం పృథివీదదాతు పునర్ద్యౌర్దేవీ పునరంతరిక్షం |
పునర్నః సోమ స్తన్వం దదాతు పునఃపూషా పథ్యాం 3 యా స్వస్తిః ||

ఆం హ్రీం క్రోం క్రోం హ్రీం ఆం ||

స్వామిన్ సర్వ జగన్నాథ యావత్ పూజావసానకమ్ |
తావత్త్వం ప్రీతిభావేన బిమ్బేఽస్మిన్ (కలశేస్మిన్ ప్రతిమాయాం ) సన్నిధిం కురు ||

ఆవాహితోభవ | స్థాపితోభవ | సుప్రసన్నోభవ | సన్నిహితో భవ | సన్నిరుద్ధో భవ | అవగుంఠితో భవ | సుప్రీతో భవ | సుప్రసన్నో భవ | సుముఖో భవ | వరదోభవ | ప్రసీద ప్రసీద ||

ఆత్మాహవంతుహరయస్సచేతసశ్శ్వైతైరశ్వైస్సహకేతుమద్భిః
వాతాజవైర్బలవద్భిర్మనోజవైరాయాహి శీఘ్రం మమ హవ్యాయశర్వోహం ||

ప్రాణప్రతిష్ఠాపనముహూర్తస్సుముహూర్తోస్త్విత్యనుగృహ్ణంతు సుముహూర్తోస్తు||

*(పువ్వులను అక్షతలను వరసిద్ధివినాయకునిపైయుంచి వరసిద్ధివినాయకుని పైభాగమున తాకేది)*

ఆజ్యేన దేవస్య నేత్ర ఉన్మీలయత్ (దక్షిణపూర్వం) తచ్చక్షురితి వసిష్ఠ | సూర్య | పురఉష్ణిక్
తచ్చక్షుర్దేవహితం శుక్రముచ్చరత్ | పశ్యేమ శరదశ్శతం జీవేమ శరదశ్శతమ్ ॥
గర్భాదానాది పఞ్చదశసంస్కారసిద్ధ్యర్థం ఓం ఇతి పఞ్చదశవారం జపిత్వా | పఞ్చోపచారపూజాం కుర్యాత్ ॥

## ధ్యానమ్

ఓం ఓం *(పదునైదుమార్లు చెప్పేది)*
*(వినాయకుని మనస్సున నూహించుకొనుచూ క్రింది మన్త్రమను జపించవలెను)*

శ్రీ గణేశాయ నమః | శ్రీ గణేశాయ నమః | శ్రీ గణేశాయ నమః |

ఏకదంతం శుర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజమ్ |
పాశాంకుశధరం దేవం ధ్యాయేత్ సిద్ధివినాయకమ్ ॥

ధ్యాయేద్దేవం మహాకాయం తప్తకాంచన సన్నిభమ్ |
దంతాక్షమాలాపరశుపూర్ణ మోదకహస్తమ్ |
మూదకాశక్తతుండాగ్రమేకదంతం వినాయకమ్ ॥

గణానాంత్వా గణపతిం హవామహే కవిం కవీనా ముపమశ్రవస్తమమ్ |
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనః శృణ్వన్నూతిభిస్సీదసాదనమ్ ॥

శ్రీ సిద్ధివినాయకాయ నమః | ధ్యాయామి | ధ్యానం సమర్పయామి ॥

## ఆవాహనమ్

*(పువ్వులను చేతిలోనికి తీసికొనేది)*

ఆగచ్ఛ త్వం జగన్నాథ సురాసురనమస్కృత |
అనాథనాథ సర్వజ్ఞ విఘ్నరాజ కృపాం కురు ॥

**సహస్ర........** *(పురుషసూక్తము నుండి)*

ఓం భూః అస్మిన్ బింబే శ్రీ వరసిద్ధి వినాయకమావాహయామి |
ఓం భువః శ్రీ వరసిద్ధి వినాయకమావాహయామి |
ఓం స్వః శ్రీ వరసిద్ధి వినాయకమావాహయామి |
ఓం భూర్భువస్స్వః శ్రీ వరసిద్ధి వినాయకమావాహయామి |

శ్రీ సిద్ధివినాయకాయ నమః | ఆవాహయామి ॥

*(పువ్వులను సమర్పించేది)*

ఆసనమ్

అనేకరత్నసంయుక్తం ముక్తామణి విభూషితం | రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం ||

**పురుష......** *(పురుషసూక్తము నుండి)*

శ్రీ సిద్ధివినాయకాయ నమః | ఆసనం సమర్పయామి ||

*(పువ్వులనుగాని అక్షతలనుగాని సమర్పించేది)*

పాద్యమ్

సర్వతీర్థసముద్భూతం పాద్యం గంధాదిసంయుతమ్ | విఘ్నరాజగృహాణేదం భగవన్ భక్తవత్సల ||

**ఏతావానస్య.....** *(పురుషసూక్తము నుండి)*

శ్రీ సిద్ధి వినాయకాయ నమః | పాద్యం సమర్పయామి ||

*(నీరు చల్లవలెను)*

అర్ఘ్యమ్

అర్ఘ్యం చ ఫలసంయుక్తం గంధపుష్పఫలాన్వితమ్ | గణాధ్యక్ష నమస్తే ||

**త్రిపాదూర్ధ్వ.....** *(పురుషసూక్తము నుండి)*

శ్రీ సిద్ధివినాయకాయ నమః | అర్ఘ్యం సమర్పయామి ||

*(నీరు చల్లవలెను)*

ఆచమనీయమ్

గణనాథ మయాదత్తం జగత్పావనకారణమ్ | గృహాణ ఆచమనం దేవ పూజితో యః సురైరపి ||

**తస్మాద్విరాళ....** *(పురుషసూక్తము నుండి)*

శ్రీ సిద్ధి వినాయకాయ నమః | ఆచమనీయం సమర్పయామి ||

*(నీరు చల్లవలెను)*

## మధుపర్కమ్

దధ్యాజ్యమధుసంయుక్తం మధుపర్కం మయాహృతం ।
గృహాణ సర్వలోకేశ గణనాథ నమోఽస్తుతే ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । మధువాతా ఇతి మధుపర్కం నివేదయేత్ ॥
*(మధుపర్కమును సమర్పించేది)*

ఆచమ్య । పత్రపుష్పాణి సమర్పయామి ॥

## పఞ్చామృత స్నానమ్

పయోదధికృతం చైవ మధుశర్కరసంయుతం । పఞ్చామృతస్నానమిదం క్రియతా గణనాయక

## పయస్నానమ్

*(పాలతో స్నానం)*

ఆప్యాయస్వ గౌతమస్సోమో గాయత్రీ । క్షీరస్నానే వినియోగః ॥

ఆప్యాయస్వ సమేతుతే విశ్వతస్సోమ వృష్ణ్యమ్ । భవా వాజస్య సంగథే ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । క్షీరేణ స్నపయామి ॥

## దధిస్నానమ్

*(పెరుగుతో స్నానం)*

దధిక్రాష్ణో వామదేవః దధిక్రావానుష్టుప్ ॥

దధిక్రాష్ణో ఆకారిషం జిష్ణోరశ్వస్య వాజినః । సురభినో ముఖాకరణత్ప్రాణ ఆయూంషి తారిషత్ ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । దధి స్నపయామి ॥

## ఘృతస్నానమ్

*(నేయితో స్నానం)*

శుక్రమసి పరమేష్ఠీ ఆజ్యం ॥

శుక్రమసిజ్యోతిరసి తేజోసిదేవోవస్సవితోత్పునాత్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్య రశ్మిభిః ।

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । ఆజ్యేన స్నపయామి ॥

## మధుస్నానమ్

*(తేనెతో స్నానం)*

మధువాతా రహూగణపుత్రో గౌతమో విశ్వదేవా గాయత్రీ ।

మధువాతా ఋతాయతే మధుక్షరంతి సింధవః । మాధ్వీర్నస్సంత్వోషధీః ।

మధునక్త ముతోషసో మధుమత్పార్థివం రజః ॥ మధుద్యౌ రస్తునః పితాః ।

మధుమాన్నో వనస్పతిర్మధుమా అస్తు సూర్యః । మాధ్వీర్గావో భవన్తు నః ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । మధునా స్నపయామి ॥

## శర్కరాస్నానమ్

*(చక్కెరతో స్నానం)*

స్వాదుః పవస్వేతి భార్గవో నేమిః పవమానః సోమస్త్రిష్టుప్ ।

స్వాదుః పవస్య దివ్యాయ జన్మనే స్వాదురింద్రాయ సుహవీతు నామ్నే ।

స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే బృహస్పతయే మధుమాఁ అదాభ్యః ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । శర్కరయా స్నపయామి ॥

## ఫలోదకస్నానమ్

*(నీటితో స్నానం)*

యాః ఫలీనీరిత్యస్యాథర్వణో భిషగోషధయోనుష్టుప్ ।

యాఃఫలినీర్యా అఫలా అపుష్పా యాశ్చ పుష్పిణీః ।

బృహస్పతి ప్రసూతాస్తానో ముంచంత్వం హసః ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । ఫలోదకేన స్నపయామి ॥

## శుద్ధోదక స్నానమ్

*(మంచినీటితో స్నానం.)*

ఆపోహిష్ఠా సింధుద్వీప ఆపోగాయత్రీ । శుద్ధోదకస్నానే వినియోగః ॥

*(క్రింది మన్త్రమును జపిస్తూ ఎడమచేతితో ఉద్ధరిణిలో నీళ్లు పట్టుకొని మధ్య వ్రేలుతో నీళ్ళు జల్లుకోవలయును)*

ఓం ఆపోహిష్ఠా మయోభువస్తాన ఊర్జేదధాతన । మహేరణాయ చక్షసే ॥

యోవశ్శివతమోరసస్తస్య భాజయతే హనః । ఉశతీరివ మాతరః ॥
తస్మా అరంగ మామవో యస్యక్షయాయ జిన్వథ । ఆపో జనయథా చ నః ॥

**యత్పురుషేణ.....** *(పురుషసూక్తము నుండి)*

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । శుద్ధోదకేన స్నపయామి ॥

ఆచమ్య । పత్రపుష్పాణి సమర్పయామి ॥

వస్త్రయుగ్మమ్

*(మంచినీటితో స్నానం.)*

రక్తవస్త్రయుగం దేవ తప్త కాంచన సన్నిభమ్।
భక్తాదత్తం గృహాణేదం లమ్బోదరం నమోఽస్తుతే ॥

**తం యజ్ఞం....** *(పురుషసూక్తము నుండి)*

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । వస్త్రయుగ్మం సమర్పయామి ॥

యజ్ఞోపవీతమ్

రాజితం బ్రహ్మసూత్రం చ కాంచనం చోత్తరీయకమ్ ।
గృహాణ చారు సర్వజ్ఞ భక్తానామిష్టదాయక ॥

**తస్మాద్యజ్ఞాత్....** *(పురుషసూక్తము నుండి)*

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । యజ్ఞోపవీతం సమర్పయామి ॥

ఆచమ్య ॥

*(యజ్ఞోపవీతమును సమర్పించేది)*

సింధూరచూర్ణమ్

ఉద్యద్భాస్కరసంకాశం సంధ్యావదరుణం ప్రభో ।
వీరాలంకరణం దివ్యం సింధూరం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । సింధూరచూర్ణం సమర్పయామి ॥
*(సింధూరమును సమర్పించేది)*

## ఆభరణమ్

కుండలాంగదకేయూరముక్తాహారాంగదాని చ ।
భూషణాని గృహాణేశ పార్వతీప్రియనన్దన ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । ఆభరణం సమర్పయామి ॥
*(ఆభరణమును సమర్పించేది)*

## గంధమ్

గంధకర్పూర సంయుక్తం దివ్యచందనముత్తమమ్ ।
విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥

**తస్మాద్యజ్ఞాత్...** *(పురుషసూక్తము నుండి)*

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । గంధం సమర్పయామి ॥

*(గంధమును సమర్పించేది)*

## అక్షతలు

రక్తాక్షకాంశ్చ దేవేశ గృహాణ ద్విరదానన ।
లలాటపటలే చంద్రస్తస్యోపరి విధాయతామ్ ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । అక్షతాన్ సమర్పయామి ॥

*(అక్షతలను సమర్పించేది)*

## పరిమళద్రవ్యమ్

ఫాలచంద్ర నమస్తుభ్యం నమస్తే విశ్వరూపిణే ।
నానాపరిమళద్రవ్యాణ్ గృహాణ పరమేశ్వర ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । నానావిధ పరిమళద్యవ్యాణ్ సమర్పయామి ॥

*(అక్షతలను సమర్పించేది)*

## పుష్పాణి

మాల్యాదీని సుగంధిని మాలత్యాదీని వై ప్రభూ ।
మయాహృతాని పుష్పాణి ప్రతిగృహ్ణీష్వ శాంకరే ॥

కరవీరైర్జాతి కుసుమైః సంపకైర్వకుళైః శుభైః ।
శతపత్రైశ్చకాల్హారైరచర్యేద్గణనాయకమ్ ॥

**తస్మాదశ్వా...** *(పురుషసూక్తము నుండి)*

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । పుష్పాణి సమర్పయామి ॥

*(పువ్వులను సమర్పించేది)*

### పుష్పమాలికా

మాల్యాని చ సుగంధినీ మాలక్యాదినీ చ ప్రభో ।

మయాఽహృతాని పూజార్థం గృహాణ వరదో భవ ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । పుష్పమాలికా సమర్పయామి ॥

*(పువ్వులదండను సమర్పించేది)*

### అథాంగపూజాం కరిష్యే

| | |
|---|---|
| గణేశాయ నమః । | పాదౌ పూజయామి ॥ |
| ఏకదంతాయ నమః । | గుల్ఫౌ పూజయామి ॥ |
| శూర్పకర్ణాయ నమః । | జానునీ పూజయామి ॥ |
| విఘ్నరాజాయ నమః । | జంఘే పూజయామి ॥ |
| ఆఖువహనాయ నమః । | ఊరూ పూజయామి ॥ |
| హేరంబాయ నమః । | కటిం పూజయామి ॥ |
| లంబోదరాయ నమః । | ఉదరం పూజయామి ॥ |
| గణనాథాయ నమః । | నాభిం పూజయామి ॥ |
| గణేశాయ నమః । | వక్షస్థలం పూజయామి ॥ |
| స్థూలకంఠా నమః । | కంఠం పూజయామి ॥ |
| స్కందాగ్రజాయ నమః । | స్కందౌ పూజయామి ॥ |
| పాశహస్తాయ నమః । | హస్తౌ పూజయామి ॥ |
| గజవక్త్రాయ నమః । | వక్త్రం పూజయామి ॥ |
| విఘ్నహంత్రే నమః । | నేత్రం పూజయామి ॥ |
| శూర్పకర్ణాయ నమః । | కర్ణౌ పూజయామి ॥ |
| ఫాలచంద్రాయ నమః । | లలాటం పూజయామి ॥ |
| సర్వేశ్వరాయ నమః । | శిరః పూజయామి ॥ |
| విఘ్నరాజాయ నమః । | సర్వాణ్యంగాని పూజయామి ॥ |

### అథ పత్రపూజాం కరిష్యే

| | |
|---|---|
| గణాధిపతయే నమః । | మాచీ పత్రం సమర్పయామి ॥ |
| ఉమాపుత్రాయ నమః । | బృహతీ పత్రం సమర్పయామి ॥ |
| గజాననాయ నమః । | బిల్వ పత్రం సమర్పయామి ॥ |
| హరసూనవే నమః । | దూర్వా పత్రం సమర్పయామి ॥ |
| ఇభవక్త్రాయ నమః । | శమీ పత్రం సమర్పయామి ॥ |
| వికటాయ నమః । | కరవీర పత్రం సమర్పయామి ॥ |

| | |
|---|---|
| వినాయకాయ నమః । | అశ్వత్థ పత్రం సమర్పయామి ॥ |
| కపిలాయ నమః । | అర్క పత్రం సమర్పయామి ॥ |
| భావప్రియాయ నమః । | జంబూ పత్రం సమర్పయామి ॥ |
| దేవేశాయ నమః । | విష్ణుక్రాంతి పత్రం సమర్పయామి ॥ |
| వటవే నమః । | దాడిమీ పత్రం సమర్పయామి ॥ |
| సర్వేశ్వరాయ నమః । | దేవదారూ పత్రం సమర్పయామి ॥ |
| ఫాలచంద్రాయ నమః । | మరువక పత్రం సమర్పయామి ॥ |
| హేరంబాయ నమః । | సింధువార పత్రం సమర్పయామి ॥ |
| ఏకదంతాయ నమః । | చూత పత్రం సమర్పయామి ॥ |
| శూర్పకర్ణయే నమః । | జాజీ పత్రం సమర్పయామి ॥ |
| సురరాజాయ నమః । | మరువక పత్రం సమర్పయామి ॥ |
| పాశాంకుశ ధరాయ నమః । | అపామార్గ పత్రం సమర్పయామి ॥ |
| సుముఖాయ నమః । | తులసి పత్రం సమర్పయామి ॥ |
| గణాధిపతయే నమః । | బ్రహతీ పత్రం సమర్పయామి ॥ |
| శ్రీ సిద్ధి వినాయకాయ నమః । | పత్రపూజాం సమర్పయామి ॥ |

**అథ పుష్పపూజాం కరిష్యే**

| | |
|---|---|
| ఓం విఘ్నరాజాయ నమః | మాలతీపుష్పం సమర్పయామి । |
| ఓం లంబోదరాయ నమః | పున్నాగపుష్పం సమర్పయామి । |
| ఓం శివాయ నమః | పాటలీపుష్పం సమర్పయామి । |
| ఓం వక్రతుండాయ నమః | చంపకపుష్పం సమర్పయామి । |
| ఓం శూర్పకర్ణాయ నమః | దుత్తూరపుష్పం సమర్పయామి । |
| ఓం కుబ్జాయ నమః | కరవీరపుష్పం సమర్పయామి । |
| ఓం గణేశాయ నమః | అర్కపుష్పం సమర్పయామి । |
| ఓం విఘ్ననాశినే నమః | వకుళపుష్పం సమర్పయామి । |
| ఓం వికటాయ నమః | పారిజాతపుష్పం సమర్పయామి । |
| ఓం విఘ్నహర్త్రే నమః | కల్హారపుష్పం సమర్పయామి । |
| ఓం వామనాయ నమః | కేశికీపుష్పం సమర్పయామి । |
| ఓం సర్వదేవాదిదేవాయ నమః | నంద్యావర్తపుష్పం సమర్పయామి । |
| ఓం సర్వార్తినాశినే నమః | శతపత్రపుష్పం సమర్పయామి । |

| | |
|---|---|
| ఓం సర్వదేవాధిపతయే నమః | గిరికర్ణికాపుష్పం సమర్పయామి। |
| ఓం విశ్వవంద్యాయ నమః | అతసీపుష్పం సమర్పయామి। |
| ఓం ఏకదంతాయ నమః | పద్మపుష్పం సమర్పయామి। |
| ఓం కృష్ణపింగాక్షాయ నమః | జపాపుష్పం సమర్పయామి। |
| ఓం ఫాలచంద్యాయ నమః | సేవంతికాపుష్పం సమర్పయామి। |
| ఓం గణేశాయ నమః | జాజీపుష్పం సమర్పయామి। |
| ఓం శఙ్కరసూనవే నమః | కుందపుష్పం సమర్పయామి। |
| ఓం చింతామణయే నమః | ద్రోణపుష్పం సమర్పయామి। |
| ఓం గణపతయే నమః | సమస్తపుష్పం సమర్పయామి। |

## అష్టోత్తరశతనామ పూజ

అస్య శ్రీ వరసిద్ధివినాయకాష్టోత్తర శతనామావళి మహామంత్రస్య గృత్సమదఋుషిః। గణపతిర్దేవతా। అనుష్టుప్ ఛందః। గం బీజమ్। నం శక్తిః। మం కీలకమ్।
శ్రీ గణపతి ప్రసాద సిద్ధ్యర్థే పూజనే వినియోగః॥

| | | |
|---|---|---|
| ఓం ఓం వినాయకాయ నమః। | ఓం విఘ్నరాజాయ నమః। | ఓం గౌరీపుత్రాయ నమః। |
| ఓం గణేశ్వరాయ నమః। | ఓం స్కన్దాగ్రజాయ నమః। | ఓం అవ్యయాయ నమః। |
| ఓం పూతాయ నమః। | ఓం దక్షాధ్యక్ష్యాయ నమః। | ఓం ద్విజ ప్రియాయ నమః। |
| ఓం అగ్నిగర్భచ్ఛిదే నమః। | ఓం ఇంద్రశ్రీప్రదాయ నమః। | ఓం వాణీబలప్రదాయ నమః। |
| ఓం సర్వసిద్ధిప్రదాయకాయ నమః। | ఓం సర్వథనయాయ నమః। | ఓం గౌరితనూజాయ నమః। |
| ఓం శర్వరీప్రియాయ నమః। | ఓం సర్వాత్మకాయ నమః। | ఓం సృష్టికర్త్రే నమః। |
| ఓం దేవానికార్చితాయ నమః। | ఓం శివాయ నమః। | ఓం శుద్ధాయ నమః। |
| ఓం బుద్ధిప్రియాయ నమః। | ఓం శాంతాయ నమః। | ఓం బ్రహ్మచారిణే నమః। |
| ఓం గజాననాయ నమః। | ఓం ద్వైమాతురాయ నమః। | ఓం మునిస్తుత్యాయ నమః। |
| ఓం భక్త విఘ్న వినాశనాయ నమః। | ఓం ఏక దంతాయ నమః। | ఓం చతుర్బాహవే నమః। |
| ఓం శక్తిసంయుతాయ నమః। | ఓం చతురాయ నమః। | ఓం లంబోదరాయ నమః। |
| ఓం శూర్పకర్ణాయ నమః। | ఓం హేరంబాయ నమః। | ఓం బ్రహ్మవితమాయ నమః। |
| ఓం కాలాయ నమః। | ఓం గ్రహపతయే నమః। | ఓం కామినే నమః। |
| ఓం సోమసూర్యాగ్నిలోచనాయ నమః। | ఓం పాశాంకుశధరాయ నమః। | ఓం ఛన్దాయ నమః। |
| ఓం గుణాతీతాయ నమః। | ఓం నిరంజనాయ నమః। | ఓం అకల్మషాయ నమః। |

ఓం స్వయంసిద్ధార్చితపదాయ నమః ।
ఓం బీజాపురకరాయ నమః ।
ఓం అవ్యక్తాయ నమః ।
ఓం గదినే నమః ।
ఓం వరదాయ నమః ।
ఓం శాశ్వతాయ నమః ।
ఓం కృతినే నమః ।
ఓం విద్వత్ప్రియాయ నమః ।
ఓం వీతభయాయ నమః ।
ఓం చక్రణే నమః ।
ఓం ఇక్షుచపధ్రితే నమః ।
ఓం అబ్జోత్ఫలకరాయ నమః ।
ఓం శ్రీధాయ నమః ।
ఓం శ్రీహేతవే నమః ।
ఓం స్తుతిహర్షతాయ నమః ।
ఓం కలాధ్భృతే నమః ।
ఓం జటినే నమః ।
ఓం చన్ద్రచూడాయ నమః ।
ఓం అమరేశ్వరాయ నమః ।
ఓం నాగయజ్ఞోపవితిణే నమః ।
ఓం శ్రీకాంతాయ నమః ।
ఓం రామార్చితపదాయ నమః ।
ఓం వృతీణే నమః ।
ఓం స్థూలకాంతాయ నమః ।
ఓం త్రయీకర్త్రే నమః ।
ఓం సంఘోషప్రియాయ నమః ।
ఓం పురుషోత్తమాయ నమః ।
ఓం స్థూలతుణ్డాయ నమః ।
ఓం అగ్రజన్యాయ నమః ।
ఓం గ్రామణ్యే నమః ।
ఓం గణపాయ నమః ।
ఓం స్థిరాయ నమః ।
ఓం వృద్ధిదాయ నమః ।
ఓం సుభగాయ నమః ।
ఓం శూరాయ నమః ।
ఓం వాగీశాయ నమః ।
ఓం సిద్ధిదాయ నమః ।
ఓం దుర్వాబిల్వప్రియాయ నమః ।
ఓం కన్తాయ నమః ।
ఓం పాపహారిణే నమః ।
ఓం కృతగమాయ నమః ।
ఓం సమాహితాయ నమః ।
ఓం వక్రతుణ్డాయ నమః ।
ఓం శ్రీప్రదాయ నమః ।
ఓం సౌమ్యాయ నమః ।
ఓం భక్తా కాంక్షితదాయ నమః ।
ఓం అచ్యుతాయ నమః ।
ఓం కేవలాయ నమః ।
ఓం సిద్ధాయ నమః ।
ఓం సచ్చిదానందవిగ్రహాయ నమః ।
ఓం జ్ఞానినే నమః ।
ఓం మయాయుక్తాయ నమః ।
ఓం దన్తాయ నమః ।
ఓం బ్రహ్మిష్ఠాయ నమః ।
ఓం భయావర్చితాయ నమః ।
ఓం ప్రమర్తదైత్యభయదాయ నమః ।
ఓం వ్యక్తమూర్తయే నమః ।
ఓం అమూర్తయే నమః ।
ఓం పార్వతిశంకరోత్సంగఖేలనోత్సవలాలనాయ నమః ।
ఓం సమస్తజగదధారాయ నమః ।
ఓం వరమూషకవాహనాయ నమః ।
ఓం హృష్టస్తుతాయ నమః ।
ఓం ప్రసన్నాత్మనే నమః ।

॥ ఇతి అష్టోత్తర శతనామపూజాం సపర్పయామి ॥

ధూపమ్

దశాంగం గుగ్గులం ధూపం సుగంధం చ మనోహరమ్ ।
ఉమాసుత నమస్తుభ్యం గృహాణ వరదో భవ ॥

**యత్పురుషం....** *(పురుషసూక్తము నుండి)*

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । ధూపమాఘ్రాపయామి ॥

దీపమ్

సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినాద్యోతితం మయా ।
గృహాణ మఙ్గళం దీపం ఈశపుత్ర నమోఽస్తుతే ॥

**బ్రాహ్మణోస్య....** *(పురుషసూక్తము నుండి)*

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । దీపం దర్శయామి ॥

ఆచమ్య । పత్రపుష్పాణి సమర్పయామి ॥

నైవేద్యమ్

*(నీటితో చదరమును గీసి దాని మధ్యలో 'శ్రీ' అని వ్రాసి దానిపై నైవేద్యమును పెట్టవలెను. పాత్రలపై మూతలను తీసి పదార్థములచుట్టూ నీటిని చల్లి వాటిపై తులసీదళములనుగానీ అక్షతలను గానీ వుంచవలెను.)*

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుణ్డాయ ధీమహి । తన్నో దంతిః ప్రచోదయాత్ ॥

ఓం శ్రీ మహా గణపతయే నమః ॥

నిర్విషికరణార్థే తార్క్షముద్రా । అమృతీ కరణార్థే ధేను ముద్రా । పవిత్రీకరణార్థే శంఖ ముద్రా ।
సంరక్షణార్థం చక్ర ముద్రా । విపులమాయ కరణార్థే మేరు ముద్రా ।

*(నైవేద్యమును తాకుచూ ఓం అని తొమ్మిదిమార్లు అనవలెను)*

ఓంసత్యంతవర్తేనపరిషించామి

*(నైవేద్యము చుట్టూ నీటిని విడిచేది)*

భోః స్వామిన్ భోజనార్థం ఆగచ్ఛాది విజ్ఞాప్య ।

*(వినాయకుడిని భోజనమునకై ఆహ్వానించేది)*

అమృతోపస్తరణమసిస్వాహా

*(నీరు విడిచేది)*

అన్నం చతుర్విదం స్వాధు రసై శడ్భి సమంవితం ।
పరమాన్నం చ మధురం మోదకాన్ ఘృతమార్చితాన్ ।
నారికేళం ఇక్షుకాణ్డం రంభా ఫల సమంవితం ॥
మోదకాపూప లడ్డూని దధి క్షీరం చ సద్ఘృతం
భక్ష్య భోజ్యం చ నైవేద్యం, ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం ॥

ఓం ప్రాణాత్మనే గజాననాయ స్వాహా ।
ఓం అపానాత్మనే అగ్రపూజ్యాయ స్వాహా ।
ఓం వ్యానాత్మనే వినాయకాయ స్వాహా ।
ఓం ఉదానాత్మనే హేరమ్బాయ స్వాహా ।
ఓం సమానాత్మనే సుముఖాయ స్వాహా ।

నైవేద్యం గృహ్యతాం దేవ భక్తి మే అచలాం కురుః ।
ఈప్సితం మే వరం దేహి ఇహత్ర చ పరాం గతిం ॥

సుగంధాన్ సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతవాచితాన్ ।
నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్గైః ప్రకల్పితామ్ ॥

భక్ష్యం భోజ్యం చ లేహ్యం చ చోష్యం పానీయమేవ చ ।
ఇదం గృహాణ నైవేద్యం మయాదత్తం వినాయక ॥

**చంద్రమా....** *(పురుషసూక్తము నుండి)*

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । నైవేద్యం సమర్పయామి ॥

*(గాయత్రీ మన్త్రమును ఐదుమార్లు జపించేది)*

సర్వత్ర అమృతోపిధాన్యమసి స్వాహా ॥

## ఉత్తరాపోషణమ్

గంగోదకం సమానీతం కర్పూరాగరు సంయుతం ।
భక్త్యాదత్తం గృహాణేదం విఘ్న రాజా నమోఽస్తుతే ॥

మధే మధ్యే పానీయం సమర్పయామి । హస్తప్రక్షాళనమ్ । పాదప్రక్షాళనమ్ । ముఖప్రక్షాళనమ్

ఓంశ్రీసిద్ధివినాయకాయనమఃఉత్తరాపోషణంసమర్పయామి.

*(పంచపాత్ర/శంఖము నుండి నీరుజాలువారునటుల విడిచేది)*

ఆచమ్య ।

## మహాఫలమ్

*(ఒక పెద్దదైన ఫలముపై అక్షతలను గాని తులసీదళమును గాని వుంచవలెను)*

ఇదం ఫలం మయాదేవ స్థాపితం పురతస్థవ ।
తేన మయ సఫలావాప్తిర్భవేత్ జన్మనిజన్మని ॥

ఓం శ్రీ మహా గణపతయే నమః । మహాఫలం సమర్పయామి ।

## ఫలాష్టకమ్

*(ఒక ఫలములపై అక్షతలను గాని తులసీదళమును గాని వుంచవలెను)*

నారికేళం చ నారంగ కదలీ మతులుంగకం
ఇక్షు ఖణ్డం గృహాణేశ, ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం ॥
దాడిమ్బ బదరీ జంబూ కపిత్థం ప్రభ్రతీని చ ।
ద్రాక్షా ఖర్జూర పనస ఫలాని ప్రతిగృహ్యతామ్ ॥

ఓం శ్రీ మహా గణపతయే నమః । ఫలాష్టకం సమర్పయామి ॥

## కరోద్వర్తనమ్

కరోద్వర్తన్కం దేవమయా దత్తం హి భక్తిథః ।
చారు చంద్ర ప్రభాం దివ్యం గృహ్ణా జగదీశ్వర ॥

ఓం శ్రీ మహా గణపతయే నమః । కరోద్వర్తనార్థే చందనం సమర్పయామి ॥

## తాంబూలమ్

పూగిఫలం సతాంబూలం నాగవల్లి దళైర్యుతమ్ ।
తామ్బూలం గృహ్యతాం దేవ యేల లవంగ సమ్యుక్తమ్ ॥

**నాభ్యా ఆసీదతి...** *(పురుషసూక్తము నుండి)*

ఓం శ్రీ మహా గణపతయే నమః । పూగీఫల తామ్బూలం సమర్పయామి ॥

## దక్షిణ

సదానందవిఘ్నేశ పుష్కలాని ధనాని చ ।
భూమ్యాం స్థితాని భగవన్ స్వీకురుష్వ వినాయక ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । సువర్ణపుష్పం సమర్పయామి ॥

## ఆభరణమ్

వజ్రమాణిక్య వైఢూర్యముక్తావిద్రుమ మండితమ్ ।
పుష్యరాగసమాయుక్తం భూషణం ప్రతిగృహ్యతామ్ ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । ఆభరణాని సమర్పయామి ॥

## దూర్వాయుగ్మ పూజ

| | |
|---|---|
| గణాధిపతయే నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| ఉమాపుత్రాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| ఏకదంతాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| అఘనాశినే నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| కుమారగురవే నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| విఘ్నరాజాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| లంబోదరాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| వికటాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| హేరంబాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| కపిలాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| భాలచంద్రాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| ఇభవక్త్రాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| శూర్పకర్ణాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| ద్వైమాతురాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| సుముఖాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| విఘ్నరాజాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| సురరాజాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| మూషకవాహనాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| సర్వసిద్ధిప్రదాయకాయ నమః । | దూర్వా యుగ్మం పూజయామి ॥ |
| శ్రీ సిద్ధి వినాయకాయ నమః । | దూర్వా పూజాం సమర్పయామి ॥ |

గణాధిప నమస్తేஉస్తు ఉమాపుత్రాఘనాశన।
ఏకదంతే భవక్త్రేతి తథా మూషికవాహన ॥

వినాయకేశ పుత్రేతి సర్వసిద్ధిప్రదాయక ।
కుమర గురవే తుభ్యం పూజనీయ ప్రయత్నతః ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । దూర్వాం సమర్పయామి ॥

## నీరాజనమ్

చంద్రాదిత్యౌ చ ధరణిర్విద్యుదగ్నిస్త్వమేవ హి ।
త్వమేవ సర్వతేజాంసి ఆర్తిక్యం ప్రతిగృహ్యతామ్ ॥

సామ్రాజ్యం భౌజ్యం స్వారాజ్యం వైరాజ్యమ్ । పారమేష్ఠ్యం రాజ్యం మహారాజ్యమాధిపత్యమయం
సమంతపర్యాయీస్యాత్సార్వభౌమస్సార్వాయుష ఆంతాదాపరార్ధాత్పృథివ్యై సముద్రపర్యంతాయా
ఏకరాళితి ॥

శ్రీ సిద్ధి వినాయకాయ నమః । నీరాజనం సమర్పయామి ॥

నీరాజనానంతరం ఆచమనీయం సమర్పయామి । పత్రపుష్పాణి సమర్పయామి ॥

## మంత్ర పుష్పమ్

*(యావచ్ఛక్తి వేదోక్త మంత్రపుష్పమును చెప్పవలెను)*

వినాయకేతి పుత్రేతి గణరాజ సురోత్తమ ।
దేహి మే సకలాన్ భోగాన్ వందే సిద్ధి వినాయక ॥

శ్రీ మహా గణపతయే నమః । మంత్రపుష్పం సమర్పయామి ॥

## ప్రదక్షిణమ్

యాని కాని చ పాపాని జన్మాంతర కృతాని చ ।
తాని తాని వినశ్యన్తి ప్రదక్షిణే పదే పదే ॥ *(ప్రదక్షిణం)*

అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ ।
తస్మాత్ కారుణ్య భావేన రక్ష రక్ష గజానన ॥ *(నమస్కారాన్)*

పాపోఽహం పాపకర్మాహం పాపాఽత్మా పాపసంభవః
త్రాహి మాం కృపయా దేవ శరణాగతవత్సల ॥

అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్ కారుణ్య భావేన రక్ష రక్షో గణాధిప ॥

శ్రీ మహా గణపతయే నమః । ప్రదక్షిణాన్ సమర్పయామి ॥

పునరర్ఘ్యం గృహాణేదం గంధపుష్పఫలాన్వితమ్ ।
ఈప్సితం మే వరం దేహి గణరాజ నమోఽస్తుతే ॥

శ్రీ మహా గణపతయే నమః । పునరర్ఘ్యం సమర్పయామి ॥

ప్రార్థన

నమస్తే దేవదేవేశ భక్తానాం అభయప్రద ।
విఘ్నం నాశయ కాలేశ హరాత్మజ నమోఽస్తుతే ॥

ప్రదక్షిణా త్రయం దేవ ప్రయత్నేన మయాకృతం ।
దాసోం ఇతి మాం రక్ష నమస్తే భక్తవత్సల ॥

కృతం మే హర దేవేశ, శివ పుత్ర నమోఽస్తుతే ।
సిద్ధిప్రద మమాప్యేష సర్వాన్ కామాన్ ప్రపూరయ ॥

త్వత్ ప్రసాదేన సర్వాణి కార్యాణి చ కరోమ్యహం ।
శత్రునాం నాశనం చైవ విఘ్నానాం ధ్వంసనం కురు ॥

ఇతి ప్రార్థనాం సమర్పయామి ॥

నమస్కారమ్

*(శక్తికొలది ఇరువదియొక్క నమస్కారములను చేయవలెను)*

నమః సర్వ హితార్థాయ జగధార హేతవే ।
సాష్టాంగోయం ప్రణామస్తే ప్రయత్నేన మయా కృతః ।
ఊరూసా శిరసా దృష్ట్వా మనసా వాచసా తథా ।
పద్భ్యాం కరాభ్యాం జానుభ్యాం ప్రణామోష్టాఙ్గం ఉచ్యతే ॥

శ్రీ మహా గణపతయే నమః । నమస్కారాన్ సమర్పయామి ॥

ఉపాయయనదానమ్

ప్రాణానాయమ్య

సంకల్ప్య

మమోపాత్త సమస్త దురితక్షయద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం । మయాకృత శ్రీ వరసిద్ధివినయక వ్రతఫలావాప్త్యర్థం ఉపాయనదానం కరిష్యే । తదంగత్వేన బ్రాహ్మణపూజాం చ కరిష్యే ॥

ప్రయతవాణిః శరణం ప్రపద్యే స్వస్తి సంబాధేష్వభయం నో అస్తు ।

శ్రీ వరసిద్ధివినాయక స్వరూపస్య బ్రాహ్మణస్య ఇదమిదమాసనమ్ ।
శ్రీ వరసిద్ధి వినాయకం భవత్సు ఆవాహయిష్యే । ఇమే గంధాః । ఇమే అక్షతాః । ఇమాని వః పిష్పాణి ।
ధూపదీపాదిసకలారాధనైః స్వర్చితమస్తు । వినాయకస్య ప్రతిమాం వస్త్రయుగ్మేన వేష్టితాం ॥

తుభ్యం దాస్యామి విప్రేంద్ర ప్రీయతాం మే గజానన ।
దశానాం మోదకానాం చ ఫలం దక్షిణయా యుతమ్ ।
విప్రాయ తుభ్యం దాస్యామి వాయనం ప్రీతయే తవ ।
గణేశః ప్రతిగృహ్ణాతి గణేశో వై దదాతి చ ।
గణేశస్తారక ఉభాభ్యాం గణేశాయ నమో నమః ।

ఇదముపాయనం సుదక్షిణాకం సతాంబూలం సమోదకం శ్రీసిద్ధివినాయక ప్రీతిం
కామయమానస్తుభ్యమహం సంప్రదదే ॥ న మమ న మమ ॥

*(దానమునుయిచ్చేవారు క్రింది మన్త్రమును చెప్పేది)*
దేవస్య త్వా సవితు ప్రసవేశ్వినోర్బాహుభ్యాం పూష్ణో హస్తాభ్యాం । ప్రతిగృహ్ణామి ॥
*(దానమునుపుచ్చుకొనేవారు క్రింది మన్త్రమును చెప్పేది)*

ఇతి ప్రతిగృహ్ణీయాత్ ॥

## రాజోపచారమ్

గృహాణ పరమేశాన సరత్నే ఛత్ర చామరే ।
దర్పణం వ్యఞ్జనం చైవ రాజభోగాయ యత్నతః ॥

శ్రీ మహా గణపతయే నమః । ఛత్రం ధారయామి । చామరం వీచయామి । నృత్యం దర్శయామి । గీతం శ్రావయామి । వాద్యం ఘోషయామి । పురాణం శ్రావయామి । పఞ్చాఙ్గం శ్రావయామి । ఆందోళకమారోహయామి । అశ్వమారోహయామి । గజమారోహయామి । ధ్వజమరోహయామి । సమస్తరాజోపచారదేవోపచార భక్త్యుపచార శక్త్యుపచార సర్వోపచార పూజాం సమర్పయామి ॥

## శంఖ భ్రమణమ్

*(నీటిని శంఖములో పోసి మూడుసార్లు త్రిప్పి ఆనీటిని క్రిందికి విడిచేది)*

ఇమాం ఆపశివతమ ఇమం సర్వస్య భేషజే ।
ఇమాం రాష్ట్రస్య వర్ధిని ఇమాం రాష్ట్ర భృతోమత ॥

### తీర్థ ప్రాశనమ్

అకాల మృత్యు హరణం సర్వ వ్యాధి నివారణం ।
సర్వ పాపోపశమనం శ్రీ గణేశ పాదోదకం శుభమ్ ॥

### అర్ఘ్య ప్రదానమ్

*(పూజకు ఆలస్యముగా వచ్చినవారు, ఉపవాసముచేసినవారు, వంటచేయుటచే పూజచేయనలవికాని స్త్రీలు అర్ఘ్యమిచ్చినచో పూజను పూర్తిగా చేసినంత ఫలము వచ్చును)*

గౌరీ పుత్ర నమస్తేస్తు సర్వ సిద్ధి వినాయక ।
సర్వ సంకట నాశాయ గృహాణార్ఘ్యం నమోఽస్తుతే ॥
గౌరి పుత్రాయ నమః । ప్రథమార్ఘ్యం సమర్పయామి ॥

వినాయక నమస్తుభ్యం సర్వ కామ్య ఫల ప్రద ।
వాంఛితం దేహి మే దత్తం గృహాణార్ఘ్యం నమోఽస్తుతే ॥
వినాయకాయ నమః । ద్వితీయార్ఘ్యం సమర్పయామి ॥

భాలచంద్ర నమస్తుభ్యం భక్తానాం భద్రదాయక ।
గంధ పుష్ప ఫలైర్యుక్తం గృహాణార్ఘ్యం నమోఽస్తుతే ॥
భాలచంద్రాయ నమః । తృతీయ అర్ఘ్యం సమర్పయామి ॥

తీర్థానాం ఉత్తమం దేవి గణేశ ప్రియ వల్లభే ।
సర్వ సంకట నాశార్థం చతుర్థార్ఘ్యం నమో ॥
లంబోదరాయ నమః । చతుర్థ్యార్ఘ్యం సమర్పయామి ॥

### అథ చన్ద్రార్ఘ్యమ్

నమః సోమాయ దేవాయ ద్విజ రాజాయ పాలినే ।
పాహి మాం కృపయా దేవ నక్షత్రేశ నమోఽస్తుతే ॥

క్షీరోదార్ణవ సంభూత అత్రి నేత్ర సముద్భవ ।
గృహాణార్ఘ్యం మయాదత్తం రోహిణ్యా సహిత ప్రభో ॥
సోమాయ నమః । ప్రథమార్ఘ్యం సమర్పయామి ॥

నమస్తే రోహిణీకాంత భద్రరూప నిశాకర ।
గృహాణార్ఘ్యం మయాదత్తం రామానుజ నమోఽస్తుతే ॥
నిశాకరాయ నమః । ద్వితీయార్ఘ్యం సమర్పయామి ॥

సంసార రూదో వ్యథితమ్మిమా సద సంకష్టభూతం సుముఖ ప్రసీద
సత్త్వం హి మే నాశాయ కష్టసంఘా౯ నమో నమః ।
కష్ట వినాశకాయ నమః । తృతీయ అర్ఘ్యం సమర్పయామి ॥

ఇతి ప్రార్థనాం సమర్పయామి ॥

## ఆత్మ సమర్పణమ్

యస్య స్మృత్యా చ నామ్నోక్త్యా తపః పూజా క్రియాదిషు ।
న్యూనం సమ్పూర్ణతాం యాతి సద్యో వన్దే తమచ్యుతమ్ ॥

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్దన ।
యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తు మే ॥

అనేన మయా కృతేన శ్రీ వరసిద్ధివినాయకః సుప్రీతో సుప్రసన్నో వరదో భవతు ।

మధ్యే మన్త్ర తన్త్ర స్వర వర్ణ న్యూనాతిరిక్త లోప దోష ప్రాయశ్చిత్తార్థం నామత్రయ మహామన్త్ర జపం కరిష్యే ॥

ఓం అచ్యుతాయ నమః । ఓం అనంతాయ నమః । ఓం గోవిందాయ నమః *(రెండుమార్లు చేయవలెను)*
అచ్యుతానంతగోవిన్దేభ్యో నమః ।

కాయేన వాచా మనసేన్ద్రియైర్వా బుద్ధ్యాత్మనా వా ప్రకృతేః స్వభావాత్ ।
కరోమి యద్యత్ సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి ॥ ఓం తత్సత్ ॥

## ప్రసాద గృహణమ్

యాః ఫలినీర్యా అఫలా అపుష్పాయాశ్చ పుష్పిణీః ।
బృహస్పతి ప్రసూతాస్తానో ముంచం త్వం హనః ।
శ్రీ మహా గణపతి ప్రసాదం శిరసా గృహ్ణామి ॥

అపరాధ సహస్రాణి క్రియన్తే అహర్నిశం మయా ।
తాని సర్వాణి మే దేవ క్షమస్వ పురుషోత్తమ ॥

గచ్ఛ సత్త్వముమాపుత్ర మమానుగ్రహ కారణాత్ ।
పూజితోసి మయా భక్త్యా గచ్ఛ స్వస్థానకం ప్రభో ॥

*(కలశమును కదిపేది)*

॥ ఇతి శ్రీ వరసిద్ధివినాయకవ్రతం సంపూర్ణమ్ ॥

## వరసిద్ధివినాయకా వ్రత కథా

మున్ను నైమిశారణ్యమున సత్రయాగముచేయు శౌనకాది మహర్షులకు సకలకళావిశారదుడగు సూత మహాముని విఘ్నేశ్వరోత్పత్తియు, చంద్రదర్శన దోషకారణమును, శాపమోక్ష ప్రకారమును చెప్ప దొడఁగెను.

పూర్వము గజరూపముగల రాక్షసేశ్వరుడు శివుని గూర్చి ఘోరతపము చేయగా అతని తపమునకు మెచ్చి పరమశివుడు ప్రత్యక్షమై వరము కోరుమన, గజాసురుడు పరమేశ్వర స్తోత్రముజేసి స్వామీ నీవు యెల్లప్పుడు నాయుదరమున వసించి కాపాడుమని కోరగా భక్తసులభుడగు నా మహేశ్వరుడాతని గోర్కెదీర్ప గజాసురుని యుదరమున ప్రవేశించి సుఖముగనుండె.

కైలాసమున పార్వతీదేవి భర్తజాడ తెలియక పలు తెరంగుల వెదకుచు కొంతకాలమునకు గజాసుర గర్భస్థుగుట తెలిసి రప్పించుకొను మార్గముగానక అడలుచు విష్ణుమూర్తిని దర్శించి తన పతి వృత్తాంతమును తెలిపి ఓ మహనుభావా పూర్వము భస్మాసురుని బారినుండి నా పతిని రక్షించి నాకొసగతివి. ఇప్పుడుగూడ నుపాయాంతరముచే రక్షింపుమని వేడగా హరి యా పార్వతీదేవి నోదార్చి కైలాసమున నుండుమని దెల్పి అంత బ్రహ్మాదేవతలను పిలిపించి గజాసుర సంహారమునకు గంగిరెద్దుల మేళమే యుక్తమని భావన చేసి పరమేశ్వరుని వాహనమగు నందిని గంగిరెద్దుగా నలంకరించి బ్రహ్మాది దేవతలను విచిత్రవేషముల ధరింపజేసి తానును చిరుగంటల సన్నాయినిదాల్చి గజాసుర పురముజొచ్చి అచ్చటచ్చట జగన్మోహనముగా తిరుగాడుచుండ గజాసురుడువిని, వారల పిలిచి, తన భవనము యెదుట నాడింపుమని కోరగా బ్రహ్మాదిదేవతలు తమవాద్య విశేషముల భోరుగొల్ప జగన్నాటక సూత్రధారుడగు నాహరి చిత్రవిచిత్ర గతుల గంగిరెద్దు నాడించగా గజాసురుడు పరమానంద భరితుఁడై మీకేమి కవలయునో కోరుడొసగెదనన, హరి దగ్గరికేగి ఇది శివుని వాహనమగు నంది. శివుని కనుగొనుటకు వచ్చెగాన శివునినొసంగుమని పల్కె. ఆ మాటలకు గజాసురుఁడు నివ్వెరపడి అతనిని రాక్షసాంతకుడగు శ్రీహరిగా నెఱిఁగి యిక తనకు మరణమే నిశ్చయమనుకొనుచు తనగర్భస్థుడగు పరమేశ్వరుని దలంచి నీవు నాశిరస్సు త్రైలోక్యపూజ్యముచేసి, నాచర్మము ధరింపవేయని ప్రార్థించి విష్ణుమూర్తికి తన అంగీకారము దెలుపగా నాతండు నందిని ప్రేరేపింప నందియు తన శృంగమ్ములచే గజాసురుని జీల్చి సంహరించెను. అంత మహేశ్వరుడు గజాసుర గర్భమునుండి వెలువడివచ్చి, విష్ణుపూర్తిని స్తుతించె. అంత నా హరియు దుష్టాత్ముల కిట్టి వరంబులీయరాదు. ఇచ్చినచో పాముకు పాలుపోసినట్లగునని యుపదేశించి ఈశ్వరుని బ్రహ్మాది దేవతలను వీడ్కొలిపి తాను వైకుంఠమ్మున కరిగె. అంత శివుండును నందినెక్కి కైలాసంబున కతి వేగంబుగ జనియె.

కైలాసంబున పార్వతీదేవి భర్తరాకను దేవాదుల వలన విని ముదమంది అభ్యంగన స్నానమాచరించుచు నుగుబిండిని నొక బాలునిగ జేసి ప్రాణంబొసగి వాకిలి ద్వారమున కావలియుంచె. పార్వతిస్నానారంతరము సర్వాభరణములు నలంకరించుకొనుచు పత్యాగమనును నిరీక్షించుచుండె. అంత పరమేశ్వరుండు వచ్చి, నంది నవరోహించి లోనికి బోవ వాకిలి ద్వారమందున్న బాలకుడడ్డగింప కోపావేశుఁడై త్రిశూలముచే బాలకుని కంఠంబు దునిమి లోనికేగె.

అంత పార్వతీదేవి భర్తనుగాంచి ఎదురేగి అర్ఘ్యపాద్యాదుల పూజించె. అంత పరమానందమున వారిరువురుప్రియభాషణలు ముచ్చటించుచుండ ద్వారమందలి బాలుని ప్రసంగము వచ్చె. అంత నమ్మహేశ్వరుడు తానొనసరించిన పనికి చింతించి తాను తెచ్చిన గజాసుర శిరంబు నా బాలుని కతికించి బ్రాణఁబొసంగి గజాననుండని నామంబొసంగి యాతనిని పుత్ర ప్రేమంబున ఉమామహేశ్వరులు పెంచుకొనుచుండిరి. గజాననుండు సులభముగా నెక్కి తిరిగుటకు అనింద్యుఁడను నొక ఎలుకను వాహనముగ జేసికొనియె.

కొంత కాలమ్మునకు పార్వతీపరమేశ్వరులకు కుమారస్వామి జనియించె. ఇతడు మహాబలశాలి. ఇతని వాహనము నెమలి. ఇతడు దేవతల సేనానాయకుండై ప్రఖ్యాతిగాంచి యుండెను.

ఒకనాడు దేవతలు, మునులు, మానవులు కైలాసమునకేగి పరమేశ్వరుని సేవించి విఘ్నముల కొక్కని అధిపతిగా తమకొసంగమని కోరగా తాను జ్యేష్ఠుడు గనుక ఆ యాధిపత్యమును తన కొసంగుమని గజాననుడును, మరుగుజ్జువాడు అనర్హుడు అసమర్థుడు గాన ఆ యాధిపత్యమును తన కొసంగుమని కుమారస్వామియు తండ్రిని వేడుకొనిరి. అంత నక్కుమారులనుజూచి మీలో నెవ్వరు ముల్లోకము లందరి పుణ్యనదులలో స్నానమాడి ముందుగా నా యొద్దకు వచ్చెదరో వారికి యాధిపత్యంబొసంగుదుని మహేశ్వరుడు పలుక పల్లెయని సమ్మతించి కుమారస్వామి నెమలి వాహనంబెక్కి వాయువేగంబున నేగె. అంత గజాననుండు ఖిన్నుడై తండ్రిని సమీపించి ప్రణమిల్లి అయ్యా నా అసమర్థత తా మెరిఁగియు నిట్లానతీయ దగునే మీపాద సేవకుడను, నాయందు కటాక్షముంచి తగు నుపాయంబు దెల్పి రక్షింపవే యని ప్రార్థింప మహేశ్వరుండు దయాళుడై

సకృత్ నారాయణేత్యుక్త్వా పుమాఞ్ గల్పశతత్రయమ్ ।
గంగాది సర్వతీర్థేషు స్నానో భవతి పుత్రక ॥

కుమారా ఒకసారి నారాయణ మంత్రమును జపించిన మాత్రమున మూడు వందల కల్పంబులు పుణ్యనదులలో స్నానమొనర్చిన వాడగునని సమంత్రముగా నారాయణ మంత్రం బుపదేశింప గజాననుడు నత్యంత భక్తితో నమ్మంత్రంబు జపించుచు కైలాసమున నుండె. అంతకు పూర్వము

గంగానదికి స్నానమాడనేగిన కుమారస్వామికి గజాననుడా నదిలో అమ్మంత్ర ప్రభావమున స్నానమాడి తనకెదురుగా వచ్చుచున్నట్లు కాన్పింప నతఁడు మూడుకోట్ల యేబదిలక్షల నదులలో గూడ నటులనే చూచి ఆశ్చర్యపడుచు కైలాసమునకేగి యిచటగూడ తండ్రి సమీపమందున్న గజాననుని గాంచి నమస్కరించి తన బలమును నిందించుకొని తండ్రీ అన్నగారి మహిమ తెలియక నట్లంటిని క్షమింపుము. తమ నిర్ణయంబు ననుసరించి యీఆధిపత్యంబు అన్నగారికే యొసంగుడని ప్రార్థించె. అంత నప్పరమేశ్వరునిచే భాద్రపద శుద్ధ చతుర్థి నాడు గజాననునికి విఘ్నాధిపత్యంబొసంగబడియె. ఆనాడు సర్వదేశస్థులు విఘ్నేశ్వరునికి తమ విభవము కొలది కుడుములు, ఆపూపములు మున్నగు పిండివంటలు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పానకము, వడపప్పు మొదలగునవి సమర్పించి పూజింప సంతుష్టుడై విఘ్నేశ్వరుండు కుడుములు మున్నగునవి భక్షించియు, కొన్ని వహనమునకొసంగియు, కొన్ని చేతధరించి మంద గమనమున సూర్యాస్తమయ వేళకు కైలాసంబునకేగి తల్లిదండ్రులకు ప్రణామంబు జేయబోవ ఉదరము భూమికానిన చేతులు బూమికందవయ్యె. బలవంతముగ చేతులానింప చరణంబు లాకసంబు జూచె. ఇట్లు ప్రణామంబు సేయ గడు శ్రమ నొందుచుండ, శివుని శిరంబున వెలయు చంద్రుడు చూచి వికటంబుగనవ్వె. అంతట రాజదృష్టి సోకిన రాలు గూడ నుగ్గుగునను సామెత నిక్కమగునట్లు విఘ్నదేవుని గర్భము పగిలి అందున్న కుడుములు తత్ప్రదేశం బెల్లెడల దొర్లె. అతండు మృతుండయ్యె. అంత పార్వతి శోకించుచు చంద్రుని జూచి పాపాత్ముడా నీదృష్టి తగిలి నాకుమారుడు మరణించె గాన నిన్నుజూచినవారు పాపాత్ములై నీలాపనింద లొందురుగాక యని శపించెను.

ఆసమయంబున సప్తమహర్షులు యజ్ఞంబు చేయుచు తమ భార్యలతో అగ్నిప్రదక్షిణము చేయుచుండిరి. అగ్నిదేవుడు ఆ ఋషిపత్నులను మోహించి శాప భయంబున అశక్తుడై క్షీణించుచుండ నయ్యది అగ్నిభార్య యగు స్వాహాదేవి గ్రహించి అరుంధతి రూపము తప్ప తక్కిన ఋషిపత్నుల రూపంబు తానే దాల్చి పతికి ప్రియంబు చేయ ఋషులద్దానిని గనుగొని అగ్నిదేవినితో నున్నవారు దమ భార్యలేయని శంకించి తమ భార్యలను విడనాడిరి. పార్వతి శాపానంతరము ఋషిపత్నులు చంద్రుని జూచుటచే వీరికిట్టి నీలాపనింద కలిగినది.

దేవతలు, మునులును, ఋషిపత్నుల యాపద పరమేష్ఠికి దెల్ప నాతడు సర్వజ్ఞుడగుటచే అగ్నిహోత్రుని భార్య ఋషిపత్నుల రూపంబు దాల్చి వచ్చుటదెల్పి సప్తఋషులను సమాధానపరచె. వారితో గూడ బ్రహ్మకైలాసంబున కేతెంచి ఉమామహేశ్వరుల సేవించి మృతుండై పడియున్న విఘ్నేశ్వరును బ్రతికించి ముదంబు గూర్చె. అంత దేవాదులు ఓ దేవీ పార్వాతీ నీ వొసంగిన శాపంబుచే లోకముల కెల్ల వాటిల్లెగాన దానినుపహరింపుమని ప్రార్థింప పార్వతి సంతుష్టాంతరంగయై కుమారుని జేరదీసి ముద్దాడి

యే దినంబున విఘ్నేశ్వరును చూచి చంద్రుడు నవ్వెనో నాదినంబున చంద్రుని జూడరాదు అని శాపావకాశంబొసంగె. అంత బ్రహ్మాది దేవతలు మున్నగువారు సంతసించుచు తమ నివాసమున కేగి భాగ్రపద శుద్ధ చతుర్థి యందు మాత్రము చంద్రునిం జూడక జాగరూకులై సుఖంబుగ నుండిరి. ఇట్లు కొంత కాలంబు గడచె.

ద్వాపర యుగంబున ద్వారకావాసియగు శ్రీకృష్ణుని నారదుండు దర్శించి స్తుతించి ప్రియ సంభాషణము జరుపుచూ స్వామీ సాయంసమయమయ్యె. ఈనాడు వినాయక చతుర్థిగాన పార్వతీశాపంబుచే చంద్రుని జూడరాదు. గాన నిజ గృహంబున కేగెద సెలవిండు అని పూర్వ వృత్తాంతంబంతయుని శ్రీకృష్ణునికి దెల్పి నారదుడు స్వర్గలోకమునకేగెను. అంతట కృష్ణుడు ఆనాటి రాత్రి నెవ్వరును చంద్రుని చూడరాదని పట్టణంబున చాటింపించెను. నాటి రాత్రి శ్రీకృష్ణుడు క్షీరప్రియుడగుచేత తాను మింటివంక జూడక గోష్ఠమునకు బోయి పాలు పితుకుచు పాలలోచంద్రుని ప్రతిబింబము జూచి ఆహా యిక నాకెట్టి యపనింద రానున్నదోయని సంశయమున నుండెను. కొన్నాళ్ళకు సత్రాజిత్తు సూర్యవరముచే శమంతక మణిని సంపాదించి ద్వారకా పట్టణమునకు శ్రీకృష్ణదర్శనార్థమై పోవ శ్రీకృష్ణుడు మర్యాద చేసి ఆమణిని తనకిమ్మని యడిగిన అతడు ఎనిమిది బారువల బంగారమును దినంబున కొసంగునట్టి నీ మణినెంతటి యాప్తున కేమందమతియైన యిచ్చునాయని పలికిన పోనిమ్మని కృష్ణుడూరకుండె. అంతనొకనాడా సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుండా శమంతకమును కంఠమున ధరించి వేటాడ నడవికి జనిన, నొక సింహమా మణిని మాంస ఖండమని భ్రమించి వానిని జంపి యా మణిని కొనిపోవుచుండ నొక భల్లూక మాసింగమును దునిమి యామణింగొని తన కొండ బిలమున తొట్టెలో బవళించియున్న తన కుమార్తెకు ఆటవస్తువుగ నొసంగెను. మఱునాడు సత్రాజిత్తు తమ్ముని మృతి విని శ్రీకృష్ణుడు మణి యువ్వలేదను కారణమున తన సోదరుని చంపి రత్నమపహరించెనని పట్టణమున చాటె. అది శ్రీకృష్ణుడు విని క్షీరమున చంద్ర బింబమును జూచిన దోషఫలంబిటుల కలిగనిదని యెంచి దానిం బాపుకొన బంధుజన సేనాసమేతుడై యరణ్యమునకు బోయి వెదుకగా నొక్కచో ప్రసేన మృత కళేబరంబును, సింగపు కలి జాడలును , పిదప భల్లూక చరణ విన్యాసంబును గాన్పించెను. ఆ దారింబట్టి పోవుచు నొక పర్వత గుహ లోనికి చిహ్నములుండ శ్రీకృష్ణుఁడు గృహలోని కేగి వుయ్యాలపై కట్టబడియున్న మణింజూచి దానిని గొనివచ్చుచుండ వుయ్యాలలోని బాలిక యేడ్వదొడంగెను. అది విని గుహలోనున్న జాంబవంతుడు రోషావేశుడై చనుదెంచి శ్రీకృష్ణునితో ఘోరముగా యుద్ధముచేయ శ్రీకృష్ణుండు వానితో యిరువది యెనిమిది దినంబులు యుద్ధమొనర్ప జాంబవంతుడు క్షీణబలుండై దేహంబెల్ల నొచ్చి భీతి జెందుచు తన బలంబు హరించిన పురుషుండు రావణ సంహారియగు శ్రీరామ చంద్రునిగా తలంచి అంజలి ఘటించి దేవాదిదేవా ఆర్తజనపోషా భక్తజనరక్షా నిన్ను త్రేతాయుగంబున రావణాది దుష్టరాక్షస సంహారణార్థమై అవతరించి భక్త జనులను పాలించిన శ్రీరామచంద్రునిగా నెఱింగితిని. ఆ కాలంబున నా

యందలి వాత్సల్యముచే నన్ను వరంబు కోరుమని ఆజ్ఞ యొసంగ నా బుద్ధి మాంద్యమున మీతో ద్వంద్వ యుద్ధంబు చేయవలెనని కోరుకుంటిని. ఆ కోరిక నిప్పుడు నెరవేర్చితిరి. నా శరీరంబంతయు శిథిలమయ్యెను. నీ కన్న వేఱు దిక్కు లేదనుచు భీతిచే పరిపరి విధముల ప్రార్థింప శ్రీకృష్ణుఁడు దయాళుండై జాంబవంతుని శరీరమంతయు తన హస్తమున నిమిరి భల్లూకేశ్వరా శమంతక మణి నపహించినట్లు నాపైనారోపించి అపనింద బాపుకొన వచ్చితిని. కాన మణి నొసంగిన నేనేగెదనని జాంబవంతునికి దెల్ప నతడు శ్రీకృష్ణునికి మణి సహితముగా తన కుమార్తె యగు జాంబవతిని కానుకగానొసంగెను. శ్రీకృష్ణుడు గుహ వెల్వడి పురంబు జేరి సభాస్థలికి పిన్నపెద్దలను జేర్చి సత్రాజిత్తుని రావించి యా వృత్తాంతమును జెప్పె. సత్రాజిత్తు అయ్యో పరమాత్ముడగు శ్రీకృష్ణునిపై లేనిపోని నిందలు మోపి దోషంబునకు పాల్పడితినని చాల విచారించి మణిసహితముగా తన కూతురగు సత్యభామను భార్యగా శ్రీకృష్ణునకు సమర్పించెను. శ్రీకృష్ణుడు సత్యభామను గైకొని సంతోషింమై సూర్య వర ప్రసాదితమగు నీ శమంతకమణిని నీవే యుంచుకొనుము మాకు వలదనుచు మణిని సత్రాజిత్తున కొసంగెను. శ్రీకతష్ణుడు శుభముహూర్తన జాంబవతీ సత్యభామలను పరిణయంబాడె. అచటికి వచ్చిన దేవాదులు, మునులు, స్తుతించి మీరు సమర్థులు గనుక నీలపనింద బాపుకొంటిరి. మాకేమి గతి యని ప్రార్థింప శ్రీకృష్ణుడు దయాళుడై భాద్రపద శుద్ధచతుర్థిని ప్రమాదంబున చంద్రదర్శనమయ్యేనేని ఆనాడు గణపతిని యథావిధిని పూజించి యీ శమంతక మణి కథను విని ఆ అక్షతలు శిరంబున దాల్చువారు నీలాపనింద నొందకుండెదరుగాక అని యానతీయ దేవాదులు తమతమ నివాసంబుల కేగి ప్రతి సంవత్సరము భాద్రపద శుద్ధచతుర్థి యందు తమతమ విభవము కొలది గణపతిని పూజించి అభీష్టసిద్ధి గాంచుచు సుఖంబుగా నుండిరని శాపమోక్ష ప్రకారంబును శౌనకది మునులకు సూతుండు వినిపించి వారిని వీడ్కొలిపి నిజాశ్రమంబున కరిగె.

॥ ఇతి కథా సమాప్తమ్ ॥

## విసర్జన పూజ

ఆరాధితానాం దేవతానాం పునః పూజాం కరిష్యే ॥

శ్రీ మహా గణపతి దేవతాభ్యో నమః ॥

## పునః పూజ

ఓం మహా గణపతయే నమః। ధ్యాయామి । ధ్యానం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। ఆవాహయామి ।

ఓం మహా గణపతయే నమః। ఆసనం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। పాద్యం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। అర్ఘ్యం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। ఆచమనీయం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। పఞ్చామృత స్నానం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। మహా అభిషేకం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। వస్త్రయుగ్మం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। యజ్ఞోపవీతం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। గన్ధం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। నానా పరిమళ ద్రవ్యం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। హస్తభూషణం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। అక్షతాన్ సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। పుష్పం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। నానా అలంకారం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। అంగ పూజాం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। పుష్ప పూజాం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। పత్ర పూజాం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। నామ పూజాం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। అష్టోత్తర పూజాం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః। ధూపం ఆఘ్రాపయామి

ఓం మహా గణపతయే నమః। దీపం దర్శయామి

ఓం మహా గణపతయే నమః। నైవేద్యం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః । మహాఫలం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః । ఫలాష్టకం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః । కరోద్వర్తనకం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః । తామ్బూలం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః । దక్షిణాం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః । మహానీరాజనం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః । కర్పూరదీపం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః । ప్రదక్షిణాం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః । నమస్కారాన్ సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః । రాజోపచారం సమర్పయామి ।

ఓం మహా గణపతయే నమః । మన్త్రపుష్పం సమర్పయామి ।

పూజాంతే శ్రీ మహా గణపతయే నమః । ఛత్రం ధారయామి । చామరం వీచయామి । నృత్యం దర్శయామి । గీతం శ్రావయామి । వాద్యం ఘోషయామి । పురాణం శ్రావయామి । పఞ్చాఙ్గం శ్రావయామి । ఆందోళకమారోహయామి । అశ్వమారోహయామి । గజమారోహయామి । ధ్వజమరోహయామి । శ్రీ మహా గణపతి దేవతాభ్యో నమః । సమస్తరాజోపచారదేవోపచార భక్త్యుపచార శక్త్యుపచార సర్వోపచార పూజాస్సమర్పయామి ॥

॥ సర్వం శ్రీ కృష్ణార్పణమస్తు ॥